చిన్నకథ

"మధుర రహస్యం"

"ఏ-!" అంది ఆమె.

"అయ్యో" అన్నాడతను.

తలవంచుకొని ఏదో ఆలోచనలో మునిగి అతను వస్తున్నాడు. ఎటో చూస్తూ వస్తోంది ఆమె. అన్నీ పెద్ద పెద్ద భవనాలాయె. వాటికేసే చూస్తూవస్తోంది. ఏముంది,—ఇదరూ ఢీకొన్నారు. ఫలితం పై శబ్దాలూ, ఆమె చేతిలో హాండ్ బాగ్ దూరంగాపోయి పడడమూ. ఇద్దరూ ఒక నిముషం అలా ఉండిపోయారు. మళ్ళీ ఇద్దరూ ఒకేసారి "వెరీ సారీ" అన్నారు. అతను కంగారుగా ఆ హాండ్ బాగ్ తీసి ఆమె కీయబోయాడు.

"పరవాలేదు లెండి, నేనే తీసుకుంటాను," అని ఇంగ్లీషులో అంటూ ఆమె ముందుగా హాండ్ బాగ్ తీసుకుంది.

"క్షమించాలి, నేను చూడలేదండి," అన్నాడతను. వారి సంభాషణ ఇంగ్లీషులోనే సాగుతోంది.

"నన్నే మీరు క్షమించాలి: నే నలా దిక్కులు చూస్తూపోవడం నా తప్పు. నే నీ ఊరుకు కొత్త అని అందరికీ తెలిసేటట్లు చేసుకుంటున్నాను," అని నవ్వుతూ "గుడ్ బై" చెప్పి వెళ్ళిపోతోంది. ఇంతలో ఒక బస్సు అటు వస్తోంది.

"ప్లీజ్, ఈ బస్ "పారిస్"కు పోతుంది కదూ?"

"ఆ, పోతుంది" అన్నాడు.

"థాంక్స్" అని చెప్పి బస్ స్టాపు దగ్గరకు పరుగెత్తుకుపోయి బస్ ఎక్కి వెళ్ళిపోయింది.

అతను అలా కొంతసేపు చూస్తూ నిలబడ్డాడు. ఆమెతో ఇంకా కొంతసేపు మాట్లాడితే బాగుండు ననిపించింది. వెనుకకు తిరిగి పోసాగాడు. కాని ఆమె కనిపిస్తూనే ఉంది. అతని కళ్ళముందు ఎంత అందంగా ఉంది! మనిషి చూస్తే అట్టేలేదు. సన్నగా, కొంచెం పొట్టిగా ఉంది. కాని నల్లగా నిగనిగలాడుతున్న జడమాత్రం మోకాళ్ళవరకూ వేలాడుతోంది. ఆమె బొమ్మలా తెల్లగా ఉంది. ముట్టుకుంటే కందిపోతుందేమో నన్నంత సుకుమారంగా కనిపించింది అతనికి. ఆమెకళ్ళు కోలగాఉన్న ఆ చిన్న మొగంలో అవే అంతాలా ఉన్నాయి. మళ్ళయాత్రే ఆమె కాళ్ళు నడుకున్నాడు.

ఇంగ్లీషు అంతచక్కగా మాట్లాడుతోంది. అసలు మళయాళీ ఆడవాళ్ళలో అడొక మక్కుమారసౌందర్యం ఉంటుందనుకున్నాడతను. ఆమె వేషం ఆడంబరంగా ఏమీ లేదు. తెల్లని వాయిల్ చీర, తెల్లరవికె: మెడలో నన్ను ని ఒంటిపేట గొలుసు—తప్పితే ఇంకొకటి లేదు. చేతికి రిస్ట్ వాచి మాత్రం ఉంది. అసలు ఆమెలో ఏదో ఆకర్షణ ఉన్నట్టు కాదా? ఆకర్షణలు లేకపోతే మాత్రమేం?

'ఛీ, ఈ ఆలోచనలేమిటి నాకు' అని మనస్సును అణచిపెట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని అది తిరిగి తిరిగి తనూ, ఆమె ఢీకోడం, వెరీ సారీ అనుకోడం, తను హాండ్ బాగ్ అందియ్యబోవడం, కాసేపు మామూలుగా కోరితే ఆమె చెప్పుతూ అంతకన్న పెద్దమామూలు కోరికోడం మొదలైన దృశ్యాలు తీసుకుపోతోంది. మనస్సును లొంగదీయలేక కొట్టుకుంటున్నాడు. ఇంటికి చేరుకునే సరికి శాంత లొంగదీసుకోగలిగాడు.

2

అసలు ఇంతకీ అతనెవరో మీకు చెప్పలేదు కదూ. క్షమించాలి, చెపుతున్నాను.

అతని పేరు గోపాలరావు. ఏదో కంపెనీలో అకౌంటెంటుగా పని చేస్తున్నాడు. కుర్రవాడేమీ కాదు: దారిపోయే ప్రతి ఆడపిల్లనేసి చూడడానికి ముప్పై రెండేళ్ళున్నాయి. భార్యా ఇద్దరు పిల్లలూను. ఉద్యోగానికి తోడు ఇంటిదగ్గర ప్రత్యేకమైన ఆస్తి కొంత ఉండడంచేత మద్రాసులోనైనా ఏమీ లోటు లేకుండా పోతోంది అతని జీవితం. చిన్నప్పటి నుంచీ కోరి తెచ్చుకొన్న భార్య. తోడునీడగా మేమే. పాపాక్షు లక్ష్మీదేవిలా ఉంటుంది. అందంలోనూ. తెలివి తేటలలోనూ, పనిలోనూ కూడా ఆమె ముందే ఉంటుంది. ఇద్దరి మధ్య పట్టత్తుమాటరాదు. అంత అనురాగంగా ఉంటారు. పిల్ల లిద్దరూ రత్నాలలాంటి వారు. ఇంకేం కావాలి? సంసార సుఖం ఏమిటో వాళ్ళు పూర్తిగా అనుభవిస్తున్నారు. ఇప్పుడు భార్య ఆరిగి గర్భిణి. మద్రాసులోనే వుంచుకొని సదుపాయాలు చేసుకోడం కష్టం కాబట్టి అత్తగారి బలవంతంమీద పుట్టింటికే పుడుదు పోనుకుందుకు పంపించాడు. పిల్లలుకూడా ఆమెతో వెళ్ళారు. శుభవార్త ఎప్పుడు వింటానా అని ఎదురు చూస్తున్నాడు.

భార్య అంటే అంత ప్రాణంగా చూసుకొనేవాడు. ఆమెను విడిచి ఎలా వుండగలిడు. ఇంట్లో ఒక్క నిముషం తోచడం లేదు. అన్నమానం భార్య వుంటే అలా చేసేది ఇలాచేసేది అనుకుంటూ వుండేవాడు. విరహవ్యథతో తుళ్ళి తపించిపోతున్నాడు. కవులు విరహం తీసుకొని అంతంత కావ్యాలు రాశారంటే చాలా అర్థముందనుకున్నాడు. పూర్వకావ్యాన్ని అనుసరించి గడ్డంకూడా పెంచుదామనుకున్నాడు. ఇంతగా భార్యకోసం తెగ పెట్టుకొని వున్న మనిషిని మరం ఇంతకుముందు తెలుసుకున్న ఆలోచనలు పీడించినప్పుడు తన్నుతాను అసహ్యించుకున్నాడంటే అర్థంచేసుకోండి దెప్పుడి

రేపు ఆదివారం, సోమవారం కూడా సెలవ వచ్చింది. అత సోమవారం సెలవలంటే భయపడుతున్నాడు. ఆఫీసు రోజుల్లో కొంత కాకపోతే కొంతైనా తెగ మరచిపోతాడు. సెలవ రోజుల్లో పేచీ కాబట్టి లేక అతని మనస్సు అస్తమానం భార్య దగ్గరకి పోతుంది. సినిమాలు చూసుకుందామంటే అతని మనస్సు నిలబడదు. పోనీ ఆ విరహవ్యథలో చదువుదామంటే అవి తన విరహాన్ని ఇంకా ఉద్రేకం చేసివేస్తాయి. ఇక సినిమాకు పోదామంటే భార్య పక్కన లేందే సినిమా చూడబుద్ధి పోయేదతనికి, ఇప్పుడు వరుసగా రెండు రోజులు సెలవు వచ్చాయి. ఈ రెండ్నాళ్ళు గడపడానికి తెగ బాధపడుతూ అనుకొంటూ శేషు నుంచి వచ్చిన బోయేవాడిలా భయపడుతూ హోటలులో తిండి తినివచ్చి నిద్రపోయాడు.

3

ఆదివారం పొద్దున్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, కాఫీ తాగి మ్యూజియానికి బయలుదేరాడు. అతనికి కళ అంటే అభిరుచి మెండు. ప్రాచీనకాలపు చిత్రపటాలు ఒక్కటొక్కటే శ్రద్ధగా చూస్తూ వస్తున్నాడు. ఇదివరకు చాలా సార్లు చూసినవే, అయినా ఎన్నిసార్లు చూసినా అతనికి అప్పటికప్పుడు నూతనానందం కలుగుతూనే వుంటుంది. పల్లవుల కాలంనాటి ఒక పెద్దశిలావిగ్రహం చూస్తూ నిలబడిపోయాడు. ఆ శిల్పి ఎవడో తనకు వేరు ప్రసిద్ధులు కాంచించకుండానే ఆ నల్లరాతిలో జీవం పోశాడుకదా! సౌందర్యమే మూర్తీభవించినట్లుంది ఆ ప్రతిమ. ఆ అవయవ సౌష్ఠవం, ఆ ముఖ భంగిమ ఆ అలంకరణ తిలకిస్తూ తన్మయుడైపోయాడు, గోపాలరావు. ఇంతలో వక్కనుంచి యెవరో విగ్గరగా మాట్లాడుకొంటూ, నవ్వుతూ వస్తున్నారు. తన ధ్యానానికి భంగం కలగడం మూలాన అటు ఇటు తిరిగాడు—కొంచెం మెల్లగా మాట్లాడుకోకూడదా అన్న విసుగుతో.

"హల్లో!"

"హల్లో!"

"మనం మళ్ళీ కలుసుకున్నామే."

ఆమె వక్కనున్న ఆవిడ అడిగింది: "నీ స్నేహితులా, నరోజినీ?"

"నిన్నే మీరు క్షమించాలి: నే నలా దిక్కులు చూస్తూపోవడం నా తప్పు. నే నీ ఊరుకు కొత్త అని అందరికీ తెలిసేటట్లు చేసుకుంటున్నాను," అని నవ్వుతూ "గుడ్ బై" చెప్పి వెళ్ళిపోతుంది. ఇంతలో ఒక బస్సు అటు వస్తోంది.

"ప్లీజ్, ఈ బస్ "పారిస్"కు పోతుంది కదూ?"

"ఆ, పోతుంది" అన్నాడు.

"థాంక్స్" అని చెప్పి బస్ స్టాపు దగ్గరకు పరుగెత్తుకుపోయి బస్ ఎక్కి వెళ్ళిపోయింది.

అతను అలా కొంతసేపు చూస్తూ నిలబడ్డాడు. ఆమెతో ఇంకా కొంతసేపు మాట్లాడితే బాగుండు ననిపించింది. వెనుకకు తిరిగి పోసాగాడు. కాని ఆమె కనిపిస్తూనే ఉంది. అతని కళ్ళముందు ఎంత అందంగా ఉంది! మనిషి చూస్తే అట్టేలేదు. సన్నగా, కొంచెం పొట్టిగా ఉంది. కాని నల్లగా నిగనిగలాడుతున్న జడమాత్రం మోకాళ్ళవరకూ వేలాడుతోంది. ఆమె బొమ్మలా తెల్లగా ఉంది. ముట్టుకుంటే కందిపోతుందేమో నన్నంత సుకుమారంగా కనిపించింది అతనికి. ఆమెకళ్ళు కోలగాఉన్న ఆ చిన్న మొగంలో అవే అంతాలా ఉన్నాయి. మళయాళీ ఆమె కాళ్ళు నడుకున్నాడు.

ఇంగ్లీషు అంతచక్కగా మాట్లాడుతోంది. అసలు మళయాళీ ఆడవాళ్ళలో అడొక సుకుమారసౌందర్యం ఉంటుందనుకున్నాడతను. ఆమె వేషం ఆడంబరంగా ఏమీ లేదు. తెల్లని వాయిల్ చీర, తెల్లరవికె: మెడలో నన్ను ని ఒంటిపేట గొలుసు—తప్పితే ఇంకొకటి లేదు. చేతికి రిస్ట్ వాచి మాత్రం ఉంది. అసలు ఆమెలో ఏదో ఆకర్షణ ఉన్నట్టు కాదా? ఆకర్షణలు లేకపోతే మాత్రమేం?

'ఛీ, ఈ ఆలోచనలేమిటి నాకు' అని మనస్సును అణచిపెట్టుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. కాని అది తిరిగి తిరిగి తనూ, ఆమె ఢీకోడం, వెరీ సారీ అనుకోడం, తను హాండ్ బాగ్ అందియ్యబోవడం, కాసేపు మామూలుగా కోరితే ఆమె చెప్పుతూ అంతకన్న పెద్దమామూలు కోరికోడం మొదలైన దృశ్యాలు తీసుకుపోతోంది. మనస్సును లొంగదీయలేక కొట్టుకుంటున్నాడు. ఇంటికి చేరుకునే సరికి శాంత లొంగదీసుకోగలిగాడు.

2

అసలు ఇంతకీ అతనెవరో మీకు చెప్పలేదు కదూ. క్షమించాలి, చెపుతున్నాను.

అతని పేరు గోపాలరావు. ఏదో కంపెనీలో అకౌంటెంటుగా పని చేస్తున్నాడు. కుర్రవాడేమీ కాదు: దారిపోయే ప్రతి ఆడపిల్లనేసి చూడడానికి. ముప్పై రెండేళ్ళున్నాయి. భార్యా ఇద్దరు పిల్లలూను. ఉద్యోగానికి తోడు ఇంటిదగ్గర ప్రత్యేకమైన ఆస్తి కొంత ఉండడంచేత మద్రాసులోనైనా ఏమీ లోటు లేకుండా పోతోంది అతని జీవితం. చిన్నప్పటి నుంచీ కోరి తెచ్చుకొన్న భార్య. తోడునీడగా మేమే. పాపాక్షు లక్ష్మీదేవిలా ఉంటుంది. అందంలోనూ. తెలివి తేటలలోనూ, పనిలోనూ కూడా ఆమె ముందే ఉంటుంది. ఇద్దరి మధ్య పట్టత్తుమాటరాదు. అంత అనురాగంగా ఉంటారు. పిల్ల లిద్దరూ రత్నాలలాంటి వారు. ఇంకేం కావాలి? సంసార సుఖం ఏమిటో వాళ్ళు పూర్తిగా అనుభవిస్తున్నారు. ఇప్పుడు భార్య ఆరిగి గర్భిణి. మద్రాసులోనే వుంచుకొని సదుపాయాలు చేసుకోడం కష్టం కాబట్టి అత్తగారి బలవంతంమీద పుట్టింటికే పుడుదు పోనుకుందుకు పంపించాడు. పిల్లలుకూడా ఆమెతో వెళ్ళారు. శుభవార్త ఎప్పుడు వింటానా అని ఎదురు చూస్తున్నాడు.

భార్య అంటే అంత ప్రాణంగా చూసుకొనేవాడు. ఆమెను విడిచి ఎలా వుండగలిడు. ఇంట్లో ఒక్క నిముషం తోచడం లేదు. అన్నమానం భార్య వుంటే అలా చేసేది ఇలాచేసేది అనుకుంటూ వుండేవాడు. విరహవ్యథతో తుళ్ళి తపించిపోతున్నాడు. కవులు విరహం తీసుకొని అంతంత కావ్యాలు రాశారంటే చాలా అర్థముందనుకున్నాడు. పూర్వకావ్యాన్ని అనుసరించి గడ్డంకూడా పెంచుదామనుకున్నాడు. ఇంతగా భార్యకోసం తెగ పెట్టుకొని వున్న మనిషిని మరం ఇంతకుముందు తెలుసుకున్న ఆలోచనలు పీడించినప్పుడు తన్నుతాను అసహ్యించుకున్నాడంటే అర్థంచేసుకోండి

రేపు ఆదివారం, సోమవారం కూడా సెలవ వచ్చింది. అత సోమవారం సెలవలంటే భయపడుతున్నాడు. ఆఫీసు రోజుల్లో కొంత కాకపోతే కొంతైనా తెగ మరచిపోతాడు. సెలవ రోజుల్లో పేచీ కాబట్టి లేక అతని మనస్సు అస్తమానం భార్య దగ్గరకి పోతుంది. సినిమాలు చూసుకుందామంటే అతని మనస్సు నిలబడదు. పోనీ ఆ విరహవ్యథలో చదువుదామంటే అవి తన విరహాన్ని ఇంకా ఉద్రేకం చేసివేస్తాయి. ఇక సినిమాకు పోదామంటే భార్య పక్కన లేందే సినిమా చూడబుద్ధి పోయేదతనికి, ఇప్పుడు వరుసగా రెండు రోజులు సెలవు వచ్చాయి. ఈ రెండ్నాళ్ళు గడపడానికి తెగ బాధపడుతూ అనుకొంటూ శేషు నుంచి వచ్చిన బోయేవాడిలా భయపడుతూ హోటలులో తిండి తినివచ్చి నిద్రపోయాడు.

3

ఆదివారం పొద్దున్నే లేచి కాలకృత్యాలు తీర్చుకొని, కాఫీ తాగి మ్యూజియానికి బయలుదేరాడు. అతనికి కళ అంటే అభిరుచి మెండు. ప్రాచీనకాలపు చిత్రపటాలు ఒక్కటొక్కటే శ్రద్ధగా చూస్తూ వస్తున్నాడు. ఇదివరకు చాలా సార్లు చూసినవే, అయినా ఎన్నిసార్లు చూసినా అతనికి అప్పటికప్పుడు నూతనానందం కలుగుతూనే వుంటుంది. పల్లవుల కాలంనాటి ఒక పెద్దశిలావిగ్రహం చూస్తూ నిలబడిపోయాడు. ఆ శిల్పి ఎవడో తనకు వేరు ప్రసిద్ధులు కాంచించకుండానే ఆ నల్లరాతిలో జీవం పోశాడుకదా! సౌందర్యమే మూర్తీభవించినట్లుంది ఆ ప్రతిమ. ఆ అవయవ సౌష్ఠవం, ఆ ముఖ భంగిమ ఆ అలంకరణ తిలకిస్తూ తన్మయుడైపోయాడు, గోపాలరావు. ఇంతలో వక్కనుంచి యెవరో విగ్గరగా మాట్లాడుకొంటూ, నవ్వుతూ వస్తున్నారు. తన ధ్యానానికి భంగం కలగడం మూలాన అటు ఇటు తిరిగాడు—కొంచెం మెల్లగా మాట్లాడుకోకూడదా అన్న విసుగుతో.

"హల్లో!"

"హల్లో!"

"మనం మళ్ళీ కలుసుకున్నామే."

ఆమె వక్కనున్న ఆవిడ అడిగింది: "నీ స్నేహితులా, నరోజినీ?"

"నిన్నే మీరు క్షమించాలి: నే నలా దిక్కులు చూస్తూపోవడం నా తప్పు. నే నీ ఊరుకు కొత్త అని అందరికీ తెలిసేటట్లు చేసుకుంటున్నాను," అని నవ్వుతూ "గుడ్ బై" చెప్పి వెళ్ళిపోతో

జపాన్‌లో పరిసాగు పద్ధతి

మనవాటికంటె జపాన్ భూములు సారవంతమైనవి కావు అయినా, అక్కడి పంట రాలుబడి చాలా హెచ్చు. ఇందుకు కారణం అక్కడి వ్యవసాయ పద్ధతులే. ఈ పద్ధతులను—ముఖ్యంగా పరిసాగు పద్ధతులను—తెలుసుకొని, వాటిని అమలుపరచాలనే కుతూహలం మనదేశంలో ప్రస్తుతం ఎక్కువగా కనబడుతున్నది. వీటిని అప్పుడే కొన్నిచోట్ల అమలుపరచి, మంచి ఫలితాలను పొందడం జరిగింది కూడా. ఈ పద్ధతులను గురించి "ఇండియన్ ఫార్మింగ్" అనే పత్రికలో శ్రీ కె. రామయ్య, శ్రీ మోతి వి. వఫానీలు వ్రాసిన వ్యాసాని రెండు భాగాలుగా ప్రచురిస్తున్నాము. మొదటిభాగాన్ని ఫిబ్రవరి 8 వ తేదీ బుధవారం నాటి పత్రికలో ప్రచురించాము. ఇది రెండవ భాగం—ఎడిటర్, "ఆంధ్రప్రభ".

ఎరువులు

దీనిపై జరిగిన పరిశోధనలలో రసాయనిక ఎరువులను పూర్తిగా వాడితే మంచి ఫలితాలు రాగలవని తెలియవచ్చింది. భూమినిబట్టి ఎకరాకు 80-100 పౌనులు నత్రజని, 70-80 పౌనులు ఫాస్ఫారిక్ యాసిడ్, పోటాష్ మొక్కలకు అవసరం కాగలదు. జపాన్ రైతులు ఎప్పుడూ సహజమైన ఎరువులను, రసాయనిక ఎరువులను కలిపి వాడుతూవుంటారు.

సహజమైన ఎరువుల విషయంలో పచ్చి ఆకుపంట వారికివుంటుంది వీనిలో సోయా చిక్కుడు గింజలు ప్రధానంగా వుంటుంది. దీనిని ఇక మూడు వారాలకు నాట్లు వేస్తామనగా కోసి, దున్ని వేస్తారు. దీని వల్ల ఎకరాకు దాదాపు మూడు మొదలు అయిదుటన్నుల వరకు ఆకు ఎరువు వచ్చుతుంది. ఆ తరువాత నీరు పెడతారు, ఆకు ఎర్రువు భూమిలో చేరిపోవడానికిగాను ఎకరాకు మూడింట రెండువంతులు నున్నం చేస్తారు. ఈ ఆకు ఎరువుకుతోడు, సోయా చిక్కుడుపిండి, మలమూత్రాలు, గొడ్ల తొక్కిడితో తయారుచేసిన కంపోస్టుకూడా వేస్తారు. దున్నడానికి పూర్వమే ప్రకృతి సిద్ధమైన ఎరువులను వాడడం అయిగుతుంది. ఇక రసాయనిక ఎరువుల నేసి వరిపంట తరహా మట్టి వాడతారు.

ఈ విధంగా కొనసాగించిన పరిశోధనల వల్ల, దముకు పూర్వమే భూమి ఎండి వున్నప్పుడే మూడింట రెండు వంతులు అమ్మోనియం సల్ఫేటు, ఫాస్ఫేట్, పోటాష్ వాడాలని, మిగిలిన ఒకవంతు ఆ తరువాత రెండుదఫాలుగా అంటే నాట్లు అయిన మూడు వారాలు వారాలకు ఒకదఫా, చెన్నురానడానికి రెండు మూడు వారాలకు ముందుగా మరొక దఫా వాడాలని తెలుసుకున్నారు.

ఇలా చేయడంవల్ల భూమి నుంచి ఆ మ్మోనియా "గ్యాస్" రూపంలో పోకుండాను, నత్రజని ప్రయోజనాన్ని పెంచడానికి అవకాశం వుంటుందని తలంచబడింది. అమ్మోనియం సల్ఫేట్ ఎరువును సర్వసామాన్యంగా వాడతారు. యుద్ధాత్పూర్వం జపాన్‌లోనే ఈ ఎరువు దాదాపు 10 లక్షల వరకు తయారుచేసేవారు. యుద్ధకాలంలో ఇది లభ్యంకాని కారణాన రాలుబడి తగ్గినట్టుగా చెప్పబడుతున్నది.

ఇరిగేషన్ వసతి

నీటి వనరుల విషయంలో కూడా ఇండియా జపాన్‌లోని నదుపాయాలను పోల్చిచూడవలసి వుంటుంది. జపాన్‌లో ఒక్క పరిపంటకుమాత్రమే ఇరిగేషన్ వసతివుంది. మాటికి 90 వంతులపంట ఇరిగేషన్ కింద వుంటున్నది. మళ్ళు పోసేటప్పుడు, నాట్లువేటప్పుడు పుష్కలంగా నీటి నవ్వలయి వుంటుంది. తగినంత నీటి నవ్వలయి వుండగానే త్వరగా ఈ రెండు పనులూ జరిగిపోతవి. ఆ తరువాతికాలంలో నీటి నవ్వలయికి చిక్కులు వుండవచ్చు. కాని, నాట్ల సమయంలో నీటి నవ్వలయికి లోపం లేనప్పుడు, ఆ తరువాత దీనికి వచ్చే చిక్కును అంతగా లెక్కచేయరు. మొదట్లో పుష్కలంగా నీరువుంటే రాలుబడికి లోటువుండదని వారి అభిప్రాయం.

ఇక ఇండియాలో నత్రజానికి వర్షాలు కురవనప్పుడు నాట్లు ఆలస్యమై, రాలుబడి దెబ్బతింటుంది. చివరకు కాల్వల కింద ఇరిగేషన్‌లో కూడా త్వరగా నాట్లు పూర్తి చేయడానికి తగినంత నీటి నవ్వలయి లేకపోవడం వల్లను ఇరిగేషన్ వసతివుండి కూడా రాలుబడి తగ్గుతుంది. ఇక మన దేశంలో నీటి నవ్వలయి అవసరం కూడా అధికమే.

జపాన్‌లో వరిపంట ప్రధానమైనది కావడం, ప్రజలకు ప్రధానమైన ఆహార ధాన్యం కావడం వల్లను తెలివిగా వ్యవసాయం చేయడం వల్లను, రసాయనిక ఎరువుల ఉపయోగంతోను, మేలురకం విత్తనాల తయ్యారీ వల్లను అధికోత్పత్తిని సాధించారు. వీరు ప్రతి ఎకరాకు హెచ్చు పంట పండించడానికి కింది కారణాలను ప్రధానంగా పేర్కొనవచ్చు:—

(1) మేలు రకం విత్తనాల వాడకం; (2) రసాయనిక ఎరువుల వినియోగం; (3) పుష్కలంగా నీటి నవ్వలయి; (4) తెగుళ్ల నివారణ; (5) రైతులకు సలహాలు చెప్పేనిపుణులు హెచ్చుమంది అందుబాటులో వుండడం (6) ప్రజలలో ఎక్కువమంది విద్యాధికులు కావడం; (7) అనేకవ్యవసాయ సహకార సంఘాలు పనిచేయడం (8) ప్రతి రైతు పొలంమీద శ్రద్ధచూపి నిరంతరం పని చేసుకొనడం.

ఇప్పుడు ఇండియా జపాన్ పరిస్థితులకు పోల్చి చూచుకొనడం సులభమే కావచ్చు.

మేలురకం విత్తనాలు

ఇండియాలో కూడా మేలురకం విత్తనాల తయ్యారీకి ఇండియాలో కూడా అపూర్వమైన కృషి జరుగుతున్నది. అనేక రాష్ట్రాలలో ఆయా ప్రాంతాలకు తగిన రకాల విత్తనాలు లభ్యమౌతున్నవి. అయితే, కొన్ని రాష్ట్రాలలో వీటి ఫలితాలను పరిశోధించడం సమగ్రంగా జరగడం లేదు. మేలురకం విత్తనాలను ఆయా ప్రాంతాలకు తగినరీతిని విరివిగా సంపిణీ చేయడానికి ఏర్పాట్లు చేయడానికి ముందు ఈ పరిశోధనలు జరగడం ఎంతైనా అవసరం. విత్తనాల రకాలను పెంచడానికి అనేక అవకాశాలు వున్నవి కూడా.

పోతే తగినంతమంది సాంకేతిక నిపుణులు లభ్యం కాకపోవడం అనేది ముఖ్యంగా బెంగాల్, బీహారు, ఒరిస్సాలకు తీరని సమస్యగా వుంది. అదికాక పరిశోధనశాలలు ఇప్పటికంటె ఎక్కువగా వుండాలి కూడా. జపాన్‌లోవలె ప్రతి గ్రామానికి కావలసిన విత్తనాలను పండించే "ప్రాంతం" అంటూ ఏర్పాటు చేసుకొనడానికి ఇంకా చాలాకాలం మరం వేచివుండక తప్పదు. ప్రతి గ్రామంలోను వ్యవసాయ సహకార సంఘం వున్న కారణాన జపాన్ గ్రామాలు నిజం. కాలూ కాలక వ్యవసాయాన్ని డిమాన్‌స్ట్రేటర్ వున్న రాష్ట్రాలలో కూడా రైతులకు, ఈ ఉద్యోగికిమధ్య వ్యక్తిగతమైన సంబంధాలు అంటూ లేవు. అంతేకాదు—డిమాన్‌స్ట్రేటర్ పనిలో చాలాభాగం విత్తనాలు, ఎరువులు, ఇరుము వగైరా "అమ్మకాల పని"తోనే నిండిపోవడంవల్ల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వుంది.

(ఇండియన్ ఫార్మింగ్‌నుంచి)

బెల్‌గ్రేడ్‌పై "ఎగిరే పళ్ళెములు" ("ఫ్లయింగ్ సాసర్స్") కనిపించాయి—రాయిటర్ వార్త

రొంపేరు భూములు

సమస్యను సాకల్యంగా పరిశీలించి పరిష్కరించాలని సూచన

రొంపేరు బంజరు భూముల పంపకం సమస్య నత్వరమే పరిష్కరించవలసినదశలో పడింది. ఈ భూములలోని ప్రతి భాగాన్ని గురించి పోటీ పడుతున్న ఆక్రమణదారులను విచారించి, రికార్డులు, సాక్ష్యాలు పరిశీలించి, న్యాయమైన హక్కుగలవారికి ఆ భూమిని దఖలు పరచడం, కొమ్మమూరు కాల్వనుంచి ఈ భూములకు నీటివసతి కల్పించడం సాధ్యమైనంత త్వరలో జరగవలసి వున్నది.

కాని, ఈ సమస్య శీఘ్రతను ప్రభుత్వం తగినట్లుగా అర్థం చేసుకున్నట్లు కనుపించడంలేదు. ఓంగోలు సబ్ కలెక్టర్ అధివత్యం క్రింద నియమించబడిన అధికార కమిటీకార్యకలాపాలే ఇందుకునిదర్శనం. ప్రతి భూమికి సంబంధించిన తగాదాలను ప్రత్యేకంగా విచారించి, పరిష్కరించడానికి బదులుగా, స్థానికోద్యోగులద్వారా రహస్యంగా విషయసేకరణచేయించి ఈ కమిటీ తన కార్యధోరణిని పరిమితం చేసుకుంటున్నది. ఇందువల్ల ఈ సమస్యా పరిష్కారం యథాతథంగా వుంటుందేగాని, ఒక అడుగుకూడా ముందుకు పోగాడు. ఈ భూముల సంబంధంలో ఇమిడివున్న చిక్కులను, ఈ సమస్యకు యేర్పడిన ప్రాధాన్యతను తెలుసుకున్నట్లయితే, పరిష్కారమార్గం సూచితం కాగలదు.

కావట్లనుండి చిన్నగంజాం వరకు 20 మైళ్ళ పొడవునా ఈ భూములు విస్తరించి వున్నవి. 15 లేక 20 గ్రామాల పొలిమేరలోపల ఈ భూముల విస్తీర్ణం 18 వేల ఎకరాలు. మురుగు,వరదనీరు పోవడానికి ప్రత్యేకించబడిన ఈ భూములు సాగుచేయబడనేచోటేదేనా మూడువర్షాలకంటె వరకు వున్నది. ఈ మురుగు పోవడానికి కోటి రూపాయలతో అభివృద్ధి పరచినందున 6 ఫర్లాంగులకు బదులుగా 1½ ఫర్లాంగు మాత్రమే మినహాయించి మిగతా భూమి నంతా సాగుకు యివ్వవచ్చునని నిర్ణయం జరిగింది.

ప్రభుత్వం నిషేధం వున్నప్పటికీ, ఆ గ్రామాల పేద ప్రజలు పది సంవత్సరాలకు పూర్వమే ఈ భూముల నాక్రమించుకో సాగారు.అధికారోత్పత్తి విధానం పేరుతో ఈ ఆక్రమణలకు పోత్సాహం ఎక్కువైంది. 1949 నాటికే ఎవరోకరు ఏదో విధంగా ఈ భూములన్నింటినీ ఆక్రమించారు. అటు తర్వాత ఎగబడిన వారికి భూములు లేనందున ఒకే భూమిమీద ఆక్రమణహక్కు పొందడానికి అనేక మంది పోటీ పడ్డారు. 1948 నుండి ప్రభుత్వం జారీ చేసిన వివిధ రకాల ఉత్తర్వులు ఈతగాదాలను ఎక్కువచేయడానికే ఉపకరించినవి. పరస్పర విరుద్ధమైన ప్రభుత్వపు ఉత్తర్వులను పురస్కరించుకొని, ఆక్రమణలలో పోటీ పడిన పేద ప్రజలను స్థానికోద్యోగులు తప్పుదారిని పట్టించారు. ఒకరు సాగుచేస్తే "బి" ఫారంలో మరొకరి పేరు వుంటుంది. పండించిన వారిని తోసివేసి పంట మరొకరి స్వాధీనం చేయడం జరిగింది. సహకార సంఘాలకు ప్రత్యేకించిన భూములు దరిమిలా ఇతరులకు మంజూరు ఉత్తర్వులు చేశారు. జిల్లా అధికారులు, రెవిన్యూబోర్డు, కడకు గవర్నమెంటు జారీచేసిన ఉత్తర్వులు కూడా అమలు కావడంలేదు.

రోజూ పోరాటాలు కాలచాలమైపోయిన ఈ భూములలో కొంతభాగం రాజకీయబాధితులకు మంజూరు చేయబడింది. వీరిలో చాలామంది దీరవారే. తమ కిచ్చిన భూములను స్వాధీనపరచుకొనడంలో పడ్డదిన తగాదాలలో చిక్కుకొని రాజకీయబాధితులు కూడా నష్టపోతారైనారు. ఈ తగాదాలకు సంబంధించిన రికార్డులు పరస్పర విరుద్ధమైన ఆర్డర్లతో నిండి, కట్టకట్టలుగా పెరిగిపోయినవి. ఏ ఆర్డరు అమలులో వున్నదో, ఏ ఉత్తరువు రద్దయినదో తెలుసుకొనడానికి ఈ రికార్డులు చదివితే ఉన్నమతి పోతోంది.

ఈ కష్టాలకు తోడు ఆక్రమణదారులు ఆర్థికంగా ఎంతో నష్టపడ్డారు. 80 ఎకరాలకు సంబంధించిన తగాదాలో 40 మందికి పైగావున్న ఒక ముఠావారు 20 వేలు, 100 మందికి పైగా వున్న మరొక ముఠావారు 50 వేలు ఖర్చు చేసినట్లు స్పష్టపడుతున్నది. ఈసంగతులు శ్రద్ధగా ఆలోచించి ఆలోచించినట్లయితే ఈ సమస్య శీఘ్రత యెవ్వరికైనా బోధపడుతుంది.

రచన
శ్రీ బాచిన సుబ్బారావు

గత సంవత్సరం నాట్లుసమయానికి ఈ తగాదాలు రెచ్చిపోయి, శాంతిభద్రతలకు భంగం వచ్చి పోలీసులు జోక్యం కలుగజేసుకొనవలసి వచ్చింది. క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కలెక్టర్ ఆర్డర్లు, రెవిన్యూబోర్డు స్టే ఆర్డర్లు గవర్నమెంటు అప్పీళ్ళతో ఈ తగాదాలు అందరికి ఉక్కిరి బిక్కిరి చేస్తున్నవి. ఈ పరిస్థితులలో స్థానిక జాననాభ్యులు శ్రీ ప్రగడ కోటయ్యగారు ఈ సమస్య తీవ్రతను పరిష్కారం తమ ప్రథమ కర్తవ్యంగా గుర్తించడం ముదావహం. రెవిన్యూ మంత్రి మాణిక్యవేలు నాయకర్ గారిని ఆహ్వానించి ఈ సమస్య ప్రాముఖ్యాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ప్రభుత్వం ఇందుకు పూనుకొన్నట్లు చేయడానికి "రొంపేరు ఇరిగేషన్ డెవెలప్‌మెంట్ కమిటీ"ని స్థాపించి శీఘ్రాందోళన సాగిస్తున్నారు. మామూలు మార్గాలలో కాకుండా ప్రత్యేక పద్ధతులతో ఈ సమస్యను పరిష్కరించవలసిన అవసరాన్ని ప్రభుత్వానికి నచ్చజెప్పారు తత్ఫలితంగా ఈ అధికార కమిటీ నియామకం జరిగింది.

అయితే కమిటీవారు అవలంబించవలసిన విధానం మార్చించడం గాని, అవసరమైన అధికారం ఇవ్వడంగాని జరుగలేదు. కమిటీ నభ్యులైన సబ్‌కలెక్టర్, ఇంజినీర్, వెల్ఫేర్ ఆఫీసర్లకు వారి మామూలు ఉద్యోగబాధ్యతలే మిక్కుటంగా వున్నందువల్ల కమిటీ వ్యవహారాలు సాగించుటకు తగిన విరామం వుండదుగదా! ఈ కమిటీ వారే ఈ భూములను పంచిపెట్టాలంటే నిష్పక్షపాతమైన విధానాలు నిర్ణయించి, అవసరమైన అధికార మిచ్చి, తగినంత కాలాన్ని ఇందుకు ఉపయోగించుటకు ఏర్పాటు జరగాలి. జాన్ (పాటుచేయు) వాటికి ఈ భూముల పంపకం పూర్తికావాలి.

ఈ సందర్భంలో గమనించవలసిన విషయం మరొకటి కలదు. మూగాడి సాగుకు పనికివచ్చే బంజర్లు చేలంచేయడంగాని, మార్కెట్టుచేలకు విక్రయించడంగాని చేయవలయునేగాని ఉచితంగా ఇవ్వరాదని ప్రభుత్వం ఇప్పుడు చెప్పుతున్నది. రొంపేరు భూములకు ఈ విధానం వర్తింపచేయడం న్యాయంగాదు. ఈ భూములన్నీ [illegible] ఒకరి ఆక్రమణ లోనే వున్నవిగాని భారీగా లేవు. ఆక్రమణదారులు కాదాపు అందరూ పేదవారే. అయినప్పటికీ కాయకష్టంతోనూ, అంత ఖర్చులతోను భూములను బాగుచేసుకున్నారు. తగాదాలలో ఖర్చుపడి అప్పుల్ల పాలైనారు. ఈ కారణాలచేత ఇప్పటి ఆక్రమణదారులలో న్యాయమైన హక్కుగలవారికి ఈ భూములను సంక్రమింప చేయాలి. ఏ కారణంతో నైనా కొత్తవారికి ఇవ్వరాదు. అంతేగాని భూములకు నీరు సరఫరా చేయడంలో పి. డబ్ల్యు. డి. వారి జాగుచేసే మామూలు విధానంతోగాక ప్రత్యేక శ్రద్ధతో ప్రయత్నించవలసి వున్నది.

ఇండో-జాపనీస్ మత్స్య వ్యాపారసంస్థ

టోకియోలో ఏ. డి. షరాఫ్ సంభాషణలు

టోకియో, ఫిబ్రవరి 18—ఇండియాలో ఒక మత్స్యవ్యాపార సంస్థను ఇండియా, జపాన్‌లు సంయుక్తంగా ఏర్పాటు చెయ్యడాన్ని గురించి జాతీయ సంపదకు డైరెక్టర్ మిస్టర్ ఏ. డి. ప్రాఫ్ టోకియోమత్స్యవ్యాపారసంస్థతో సమాలోచనలు సాగిస్తున్నాడు.

ఈ చర్చల ఫలితంగా వచ్చే కొలది రోజులలోను ముఖ్య నిర్ణయాలు జరగవచ్చునను కొంటున్నారు.

జాపనీస్ మహిళా ఉద్యమ నాయకురాలి రాక

లండన్, ఫిబ్రవరి 18—జాపనీస్ స్వచ్ఛంద సేవికల సంఘాధ్యక్షురాలు మిస్ ఘ్యూసే ఇచికావా శ్రీ వోట్లర్ ప్రాబల్యాన్ని పరిశీలించడానికి ప్రపంచ పర్యటన సాగిస్తూ నేడు యిక్కడకు వచ్చింది.

జపాన్‌లో స్త్రీలకు వోటుహక్కు 1947 లో యివ్వబడడానికి ముందు ఆమె 30 వత్సరాలు దీనికై కృషి చేసినది.

స్టాలిన్‌తో చర్చలో కొరియా సమస్య

పదంతులపై శ్రీ మీనన్ ఖండన

మాస్కో, ఫిబ్రవరి 19—మార్షల్ స్టాలిన్‌తో తాను ఇంటర్వ్యూ జరిపిన సందర్భంలో కొరియాలో శాంతి స్థాపన సమస్య చర్చకు వచ్చినట్లు వెలువడిన వార్తలు నిజంకావని మాస్కోలోని ఇండియా రాయబారి శ్రీ వి. పి. మీనన్ నేడు అన్నారు.

జపాన్ వ్యవసాయ పద్ధతుల ప్రచారం

సీతానగరంలో ప్రదర్శనం ఏర్పాటు

విజయవాడ, ఫిబ్రవరి 20—జపాన్ వ్యవసాయ పద్ధతులను ప్రచారం చేసేందుకై గాంధిస్మారకనిధి సంఘం శాలూటి కృషి విస్తార కమిటీ నభ్యులు దేశంలో పర్యటన చేస్తున్నారని వివరిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు పశ్చిమ గోదావరి జిల్లా సీతానగరంలోని కస్తూరిబా కేంద్రంలో 23, 24 తేదీలలో ప్రదర్శనాలు జరుగగలవని; కాంగ్రెసు వర్కర్లు, ముఖ్యంగా వ్యవసాయం పట్ల ఆసక్తి గలవారు ఈ ప్రదర్శనలకు హాజరుకావలెనని కూడా శ్రీ సత్యనారాయణ రాజుగారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

కెనడా కొత్త బడ్జెట్

పెక్కురకాల పన్నుల తగ్గింపు

అట్టావా, ఫిబ్రవరి. 20—కెనడా ఆర్థిక మంత్రి మిస్టర్ డగ్లస్ యాబట్ నిన్నరాత్రి కామన్స్ సభలో కొత్త బడ్జెట్‌ను ప్రతిపాదించాడు, ఇందులో సిగరెట్ల మీద పన్ను, ఆదాయం పన్ను తగ్గించబడింది. రేడియో లైసెన్సు ధనం రద్దు చేయబడింది. పత్రికల వాడకానికి న్యూస్ ప్రింట్‌తో సహా అన్ని వస్తువులపై అమ్మకాల పన్నును రద్దు చేసున్నామని ఆయన ప్రకటించాడు.

ఖనిజ ద్రవ్యాలను దేశంనుంచి రహస్యంగా దాటవేయకుండా వారించడానికి త్వరలోనే ఒక శాసనం ప్రవేశపెట్టబడగలదనీ బడ్జెట్ ప్రధాని ధాకిన సూచనప్రకటించాడు.

చిన్నకథ

(8 వ పేజీ తరువాయి)

ఇక ఆడపిల్ల శాశ్వతనిద్రాభర్తలు ఉబలాట పడుతున్నారు. అలాగే ఆడపిల్ల పుట్టింది. ఆనందం పట్టలేక పోతున్నాడు, గోపాలరావు స్నేహితులందరికీ టీ పార్టీ చేశాడు. భార్య కూడ పిల్లలూ—పుట్టిన పిల్లకు కూడా—గుర్రంపై కాలు తీసుకొని అత్తవారింటికి పోయి. వైభవంగా బారసాల చేసుకున్నాడు. భార్యనూ పిల్లలనూ తీసుకువచ్చాడు. అతని ఇల్లు మళ్ళీ కలకల లాడుతోంది. సంసార సుఖంలో తేలి పోతున్నాడు గోపాలరావు.

కాని ఆరెండ్నాళ్ళ సంఘటనలూ అతని హృదయంలో రహస్యంగా ఉండి మధ్య మధ్య మధురమైన బాధ కలిగిస్తూనే ఉన్నాయి అతనికి.

శ్రీ మొర్జారీ దేశాయి స్వనగరాభిమానం

బొంబాయికన్న చైతన్యంగల నగరం మరొకటి లేదట

బొంబాయి,ఫిబ్రవరి17—బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మొరార్జీ దేశాయి నేడొక సమావేశంలో ప్రసంగిస్తూభారత దేశంమొత్తంమీదబొంబాయి చాల సచైతన్య విలసితమైన నగరమని అన్నారు.

నగరవాసులలో చైతన్యం తీసుకు రావడానికి ఏమిచేయాలని ప్రశ్నించినందుకు ముఖ్యమంత్రి పై విధంగా సమాధాన మిచ్చారు.

"నగరంలోని అన్నివర్గాలలోను, ముఖ్యంగా విద్యార్థులలో, వర్తకులలో చైతన్యచిహ్నాలు కనిపిస్తున్నవి. తమకు పేరే చర్యలు తీసుకోవలసిన అవసరం వారు కనిపించదు."అని ఆయన అన్నారు.

బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ మురార్జీ దేశాయి కామర్స్ గ్రాడ్యుయేట్ల సంఘనభలో ప్రసంగిస్తూ తన ప్రభుత్వం మద్యనిషేధ విధానాన్ని సమర్థించి, ప్రజాసామాన్యం కూడా దానిని బలపరుస్తున్నదన్నారు.

మద్యనిషేధాన్ని తొలగించడం ప్రజలకు అవకాశం చేసినట్టుగా తను భావిస్తున్నానని ఆయన అన్నారు.

దూరప్రాచ్య సమస్యలపై జనరల్ అసెంబ్లీ నిర్ణయాలు

అభిజ్ఞ వర్గాల సూచన

న్యూయార్క్, ఫిబ్రవరి 10—వచ్చే వారం ఇక్కడ సమావేశం కానున్న జనరల్ అసెంబ్లీ దూరప్రాచ్య సమస్యలపై [illegible] ఏమి చేయక పోవచ్చునని అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నది.

అమెరికా ప్రోత్సహంతో నిన్న జరిగిన కొరియాలో సేనలను కలిగివున్న రాజ్యాల సమావేశంలో ప్రత్యేక సూచన లేమీ ప్రతిపాదించబడనందునే వీరు ఈ అభిప్రాయాన్ని వెల్లడించారు.

ప్రపంచవశీకరణం

మీకు అన్నివనులలోను విజయం సమకూర్చగల మహాద్భుతరహస్యాలను సూచించే ఉద్గ్రంథం. 150 పేజీలు వెల రు 2-0-0

భార్యాభర్త(దాంపత్య విజ్ఞానశాస్త్రం)	1-0-0
ఉషానుందరి నవల	1-0-0
శోభారాణి నవల	1-0-0
నలుగురు దొంగలు	0-8-0
1953, 54, 55 లలో మీ జీవితఫలాలు	0-8-0

అన్ని ఆర్డరిస్తే పోస్టేజి ఉచితం

కిశోర్ పబ్లికేషన్స్ (ఎ),
5/1, లియొనార్డ్ స్ట్రీట్,
రాయపేట—మద్రాసు-14



నారసింహ లేహ్యము

బంగారుతో చెరినది మేహము, వికాక్కాక, విన్నత్తువ, శుక్ల నష్టం, అతిమూత్రం హరించి బలమును వీర్యవృద్ధిని కలిగించును. 20తు డబ్బీ రు 3-4-0. పోస్టేజి అ12. ఎ. వి. ఎ. అండ్ కో., "ఆయుర్వేదవిజ్ఞాన" పెరిదేపి :: నెల్లూరుజిల్లా

బహిష్టు!

ఆగినదా? కలవరపడకండి. ఏ కారణమువల్లనైనను ఆగిపోయిన బహిష్టును మరల జారీచేయును నిరపాయకరమైనది. పాదా మా. 3/-, స్పెషలీ 5/-, స్పెషలీ ఎక్స్ట్రా 8/- వి పి పి ప్రత్యేక ము.

Mrs P. Devee F D S (M A
Tollugunge--Calcutta
రాయండి :—
INDO-MEDICAL SUPPLIES,
26 Vaidyanadha Mudali Street